దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం , 15 - 3 -2026

## హలావత్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం లక్ష రూపాయల వితరణ



**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి 14:**
పి ఆర్ టి యు టి ఎస్ మహబుబాబాద్ జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు శ్రీ సంకా బద్రి నారయణ గారి ఆధ్వర్యంలో ఇటివల పరమపదించిన ఉపాధ్యాయుడు పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు హలావత్ శంకర్ గారి కుటుంబానికి ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంఘ క్రియశీల సబ్యత్వ నిధి నుండి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిచారు. మరణించిన సభ్యుల కుటుంబానికి సహాయం చేయడం తమ భాద్యత అని సంకా బద్రి నారాయణ తెలిపారు.శంకర్ మరణం సంఘానికి తీరని లోటని అయన అన్నారు.ఈ సందర్భంగా శంకర్ కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియ జేసారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గారికి,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ రెడ్డి బిక్షంగౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అద్యక్షులు భుక్య రామోజీ నాయక్,గుగులోత్ బొజన్, బానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దంపతుల హత్య గుండెంగలో విషాదం



గూడూరు మండలం గుండెంగ గ్రామ శివారులోని గన్యచక్ర తండాకు చెందిన భార్యాభర్తలు హైదరాబాద్‌లో హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.గన్యచక్ర తండాకు చెందిన ధారావత్ సోము, ఆయన భార్య మంగమ్మ జీవనోపాధి కోసం హైదరాబాద్‌లోని పటాన్ చెరువు ప్రాంతంలో పనిచేస్తూ అక్కడే నివసిస్తూ జీవనం గడిపేవారు.ఎప్పటిలాగే పనికి వెళ్లి తిరిగి వచ్చిన అనంతరం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వీరిని హత్య చేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన సమాచారం అందుకున్న వెంటనే పటాన్ చెరువు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది.ఈ దారుణ ఘటనతో గుండెంగ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ముస్మి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు






**తొలి సమయం కొత్తగూడ 14 మార్చి 2026**
కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడటం, దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టడం లక్ష్యంగా సర్పంచ్ దేవేందర్ సహకారంతో రెండు సీసీ కెమెరాలను ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు కుమార్ మాట్లాడుతూ, గ్రామాలు సురక్షితంగా ఉండాలంటే ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో కూడా ఇలాంటి నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, నేర రహిత సమాజం కోసం గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ఆయన కోరారు."నిఘా నీడలో ఉంటే భద్రత పెరుగుతుంది సీసీ కెమెరా మీకు రక్ష, ఊరికి రక్ష" అని ఆయన పేర్కొన్నారు.



## సర్పంచ్‌ల ఫోరం ఏకగ్రీవ ఎన్నికసర్పంచ్ అధ్యక్షులు, కార్యదర్శులుగా భాగ్యమ్మ, బిక్షపతి







**తొలి సమయం కొత్తగూడ 14 మార్చి 2026**
కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు కొత్తగూడ మండల నూతన సర్పంచ్‌లతో కలిసి సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఎన్నికల్లో కొత్తగూడ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా మల్లెల భాగ్యమ్మ (కొత్తగూడ సర్పంచ్) ను ఎంపిక చేశారు. ఉపా



ధ్యక్షుడిగా కుంజా బిక్షపతి (కోనాపూర్), ప్రధాన కార్యదర్శిగా నునవత్ ఈర్య (పోగుల్లపల్లి), సహాయ కార్యదర్శిగా వట్టం శ్రీనుబాబు (గోపాలపురం), కోశాధికారిగా తేజావత్ పార్వతి (రామన్నగూడెం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా తోలేం అనంతరావు, బానోత్ దేవేందర్, ఈసం పుష్పలత, గొంది సోని, వంక రామయ్య లను ఎంపిక చేశారు. పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, జిల్లా నాయకుడు బానోత్ రూపు సింగ్, బ్లాక్ నాయకులు కర్ర జనార్ధన్ రెడ్డి, కాయితోజు ఉపేంద్ర చారితో పాటు మండలంలోని 23 గ్రామ పంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం


### పెద్దంగర మండల అధ్యక్షుడు వెంకటేష్



**తొలి సమయం పెద్ద వంగర మార్చి 14**
జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. పెద్దంగర మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వెల్తురు నగేష్ రావడం జరిగింది మరియు జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయి మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది రానున్న రోజులలో పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. దేశభక్తి వంశీ వెంకట స్వాములు సురేష్ అజయ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ ఇన్చార్జిగా ఎలకపల్లి నియామకం

### నియామక పత్రాన అందించిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్




**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 14 :**
కొత్తగూడెం సింగరేణి బొగ్గు గనుల కాంట్రాక్ట్ డీఎల్ఆర్ సివిల్ డిపార్ట్మెంట్ నందు సూపెర్వైసర్ గా విధులు నిర్వహిస్తున్న ఎలుకపల్లి సంజయ్ ను ఐఎన్టియూసి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ కొత్తగూడెం డివిజన్ ఇంచార్జి గా నియమించడం జరిగింది. ఆయనకు శనివారం తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డు చైర్మన్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నియామక పత్రాన్ని అందించారు. జనక్ ప్రసాద్ తోపాటు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంజయ్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ఆల్బర్ట్ కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చి పెద్ద బాధ్యత వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాక నమ్మకంతో ప్రతినిత్యం డిఎల్ఆర్ కార్మికుల సమస్యల కోసం పోరాటం చేస్తూ న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.